క్లుప్తంగా

ప్రశాంతంగా ఏఈ పరీక్ష

నిజామాబాద్ అర్బన్ : జిల్లా కేంద్రంలో ఆదివారం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఈ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం 3,170 అభ్యర్థులకు గాను 2,542 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 628 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2,537 మంది హాజరయ్యారు. 633 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

నగరంలో ఉచిత వైద్యశిబిరం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పద్మశాలి ఉన్నత పాఠశాలలో ఆదివారం శాలిని హార్ట్ హాస్పిటల్, గౌతమి మహిళా వినియోగదారుల సంఘం, జిల్లా పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గుండె, చెవి, ముక్కు, గొంతు, క్యాన్సర్, ఎముకలు, చర్మవ్యాధుల వైద్యులు కూరపాటి కల్యాణ్, సుభాష్, కార్తీక్, గుజ్జేటి నవీన్, శ్యాంసుందర్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైద్యులు సుభాష్, పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, పుల్లం హన్మాండ్లు, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

మహిళల హక్కులను రక్షించుకోవాలి



సిరికొండ: మహిళల హక్కులను రక్షించుకోవాలని ప్రగతిశీల మహిళ సంఘం (పీవోడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు గోదావరి పిలుపునిచ్చారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆదివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో మహిళ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. మహిళలపై కేంద్ర ప్రభుత్వం ఫాసిస్టు మనువాద దాడికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సదస్సులో ప్రజాపంథా నాయకులు రామకృష్ణ, రమ, సత్తెక్క, మానస, సరిత, గంగామణి, స్వరూప, రమేష్, అనీస్, కిరణ్, మనోజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మానవతసదన్‌లో ఆదివారం చిన్నారులకు స్కూల్‌బ్యాగ్స్‌ను జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సంపూర్ణ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి జ్యోతి పంపిణీ చేశారు. సదన్ కేర్‌టేకర్ రమేష్, ప్రశాంత్, సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

బోనాలకు సర్వం సిద్ధం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కులదైవమైన పెద్దమ్మ తల్లికి బోనాల సమర్పణకు అంతా సిద్ధమైనట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఆర్మూర పట్టణంలోని నిజామాబాద్ రోడ్డులో ఉన్న పెద్దమ్మ ఆలయం పరిసర ప్రాంతాలను జేసీబీ సహాయంతో అంతా శుభ్రపరిచారు. ఈ నెల 12న నిర్వహించే బోనాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కుల పెద్దలు పేర్కొన్నారు. పెద్దబజార్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మందుల పోశెట్టి, జక్కం గంగాధర్, జక్కం ప్రసాద్, ఆనంద్ ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. మామిడిపల్లిలో 2 ఎకరాల్లో నిర్మిస్తున్న మున్నూరుకాపు సంఘం కల్యాణ మండపానికి ఎమ్మెల్యే రూ. 50 లక్షల నిధులను ఇది వరకే మంజూరు చేశారు. కల్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అలాగే 1,200 గజాల స్థలంలో నిర్మిస్తున్న మేరు సంఘం కల్యాణ మండప నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. దీంతో పాటు పీఎంపీ, గాడ్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్‌ఎంబీ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత, వైస్ చైర్మన్ షేక్ మున్ను, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు షురూ!

- నాగారంలో రూ. 90లక్షల నిధులతో రోడ్డు విస్తరణ పనులు
- రూ. 10లక్షలతో డ్రెయినేజీల నిర్మాణం



కొనసాగుతున్న రోడ్డు పనులు



నాగారంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రెయినేజీ



నాగారంలో కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని నాగారం ప్రాంతంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. గతంలో ఈ ప్రాంతంలో సరైన రోడ్లు, డ్రెయినేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం రోడ్డుతో పాటు, డ్రెయినేజీ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. దీంతో ఇటీవల పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తీరనున్న ఇబ్బందులు..

నాగారంలోని గోశాల రోడ్డు నుంచి డంపింగ్ యార్డు, పూజారీ కాలనీ, తదితర కాలనీకి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. దీంతో రోడ్డు వెడల్పుతోపాటు అభివృద్ధి చేయడానికి రూ. 90లక్షలు మంజూరు అయ్యాయి. సుమారు 500మీటర్ల పొడవులో రోడ్డు విస్తరణ పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. మట్టివేయడంతో పాటు కంకర వేసి తారురోడ్డు వేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ సమస్య సైతం తీరనుంది. సుమారు రూ.10లక్షల నిధులతో 120 మీటర్ల పొడవుతో డ్రెయినేజీ నిర్మాణం జరుగుతోంది. ఈరోడ్డు, డ్రెయినేజీ నిర్మాణం పూర్తయితే స్థానికులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరగా పూర్తి చేయాలి..

చాలా ఏళ్ల తర్వాత మా ప్రాంతంలో డ్రెయినేజీతో పాటు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. పనులను త్వరగా పూర్తి చేయాలి. మరిన్ని నిధులు ఇచ్చి మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి. వెనుకబడిన ప్రాంతంపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలి. –ఆనంద్, స్థానికుడు

పనులు పూర్తి చేస్తాం..

రోడ్డు, డ్రెయినేజీలకు సంబంధించి పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలోని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వేగంగా పనులు చేపడుతున్నాం. త్వరలోనే పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం. – శంకర్, మున్సిపల్ ఏఈ, నిజామాబాద్

అదుపు తప్పితే అంతే..

- గడ్కోల్ వద్ద ప్రమాదకరంగా మూలమలుపు
- అదుపుతప్పి బోల్తా పడుతున్న వాహనాలు
- గతంలో జరిగిన బైక్ ప్రమాదంలో జర్నలిస్ట్ మృతి



గడ్కోల్ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

సిరికొండ : మార్గమధ్యలో ఉన్న మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. మూలమలుపు ప్రయాణికులకు తెలిసేలా రోడ్లు, భవనాల శాఖ వారు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ప్రమదాల బారిన పడుతున్నారు.సిరికొండ నుండి కామారెడ్డి వెళ్లేమార్గంలో గడ్కోల్ తాళ్ల గుండు ఎక్స్ రోడ్ నుంచి హోన్నాజీపేట్,వాడి గ్రామాల మీదుగా సిరికొండ– నిజామాబాద్ వెళ్లే మార్గంలో మద్దుల్ ఎక్స్‌రోడ్ వరకు రోడ్డును విస్తరించారు. ఆర్అండ్‌బీ నిధులు రూ. 16 కోట్లతో రోడ్డును రెండు వరుసల రహదారిగా మార్చారు. రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో వాహనాల వేగం పెరిగింది. ఈ మార్గంలో చాలా చోట్ల మూలమలుపులు ఉన్నాయి. గడ్కోల్ దర్గా వద్ద ఉన్న మూలమలుపు మరింత ప్రమాదకరంగా మారింది. ఈ మూలమలుపు ఒక్కసారిగా తిరిగి ఉండటం వల్ల వాహనదారులు తికమక పడి అయోమయానికి గురవుతున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయి రెండు నెలలు కావస్తోంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటి నుండి ఇప్పటి వరకు ఈ మూలమలుపు వద్ద పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగాయి.

కనిపించని హెచ్చరిక బోర్డులు

రెండు వరుసల రహదారిగా మారిన ఈ మార్గంలో మూలమలుపులను,కల్వర్టులను, వంతెనలను సూచించేలా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయలేదు. రేడియం స్టిక్కర్లను కూడా వేయలేదు. దీంతో రోడ్డు మార్గమధ్యంలో ఎక్కడ ఏమి ఉందో తెలియక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రేడియం స్టిక్కర్లను వేస్తే వాహనాల బల్బుల వెలుతురుకు అవి మెరిసి అక్కడ ఏమి ఉందో తెలిసే అవకాశం ఉంది.

ఇవీ సంఘటనలు..

జిల్లాలో ప్రసిద్ధి చెందిన లొంక క్షేత్రానికి జిల్లా కేంద్రం నుంచి వెళ్లడానికి ఈ మార్గం ఎంతో అనువైనది. గతంలో లొంకకు వచ్చిన భక్తులకు చెందిన కార్లు ఈ మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలు జరిగాయి. 2020 మే నెలలో బైక్ అదుపుతప్పి జరిగిన సంఘటనలో గడ్కోల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ సతీష్‌రెడ్డి మృతి చెందాడు. మరో ప్రమాదంలో గడ్కోల్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి నాలుక తెగిపోయింది. గత పదిహేను రోజుల క్రితం సిరికొండకు చెందిన ఇద్దరు ప్రయాణిస్తున్న కారు అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న మొక్కజొన్న తోటలో బోల్తాపడింది.



మూలమలుపు వద్ద బోల్తా పడిన కారు (ఫైల్)

ప్రమాదాలు జరుగుతున్నాయి



గడ్కోల్ నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చడంతో సౌకర్యంగా మారింది. ఈ మార్గంలో మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. గడ్కోల్ వద్ద గల మూలమలుపు వద్ద జరిగిన ప్రమాదంలో గ్రామానికి చెందిన సతీష్‌రెడ్డి అనే జర్నలిస్ట్ మృతి చెందాడు. పలువురు ప్రమాదానికి గురై గాయాల పాలయ్యారు. – హేమంత్ రెడ్డి, గడ్కోల్

హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి



మద్దుల్ నుండి గడ్కోల్ వరకు విస్తరించిన రోడ్డులో మూలమలుపుల వద్ద కాని మరెక్కడ హెచ్చరిక బోర్డులను, రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయలేదు. దీని వల్ల రోడ్డుపై ఎక్కడ ఏమి ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. హెచ్చరిక బోర్డులను, రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయాలి. – కిరణ్ ,గడ్కోల్

మహిళల్లో అద్భుతమైన శక్తిసామర్థ్యాలు

నిజామాబాద్ సిటీ: మహిళల్లో అద్భుతమైన శక్తిసామర్థ్యాలు ఉన్నాయని బ్రహ్మకుమారీస్ మహిళ వింగ్ రాజయోగ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ ఫౌండేషన్ రీజినల్ కో–ఆర్డినేటర్ బీకే లక్ష్మీబహెన్‌జీ పేర్కొన్నారు. నగరంలోని నాందేవ్‌వాడ బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు తమ శక్తిని సరైన సమయంలో సరైన రీతిలో ఉపయోగించినట్లయితే సఫలత లభిస్తుందన్నారు. ఇందుకు రాజయోగం అభ్యాసం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నాందేవ్‌వాడ సెంటర్ నిర్వాహకురాలు సునీత బహెన్‌జీ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

ఆధ్యాత్మికం

సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు



జక్రాన్‌పల్లి: మండలంలోని వివేక్‌నగర్ తండాలో గల సేవాలాల్ ఆలయంలో ఆదివారం తండావాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జక్రాన్‌పల్లి ఎంపీటీసీ తలారి మరియా సతీష్, మాజీ ఎంపీటీసీ కుంచాల రాజు, సర్పంచ్ బూలిబాయి మంగ్యానాయక్, ఉపసర్పంచ్ వెంకటేష్, మోజీరాం ఉన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలి

రుద్రూర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గోవూర్ వద్ద స్థానికులు రాస్తారోకో చేశారు. మోస్రా మండలంలోని గోవూర్ –నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఆదివారం రాస్తారోకో చేపట్టి ఆందోళన చేశారు. పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని నినాదాలు చేశారు. లేనట్టయితే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నన్నేసాబ్, సత్యనారాయణ, మగ్బూల్, వార్డు సభ్యురాలు మహిముదా పాల్గొన్నారు.



ఊరేగింపునకు ఘన స్వాగతం



వర్ని: బాన్సువాడలో ఈ నెల 11న రామారావు మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటంతో బాన్సువాడ నియోజకవర్గంలో ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఊరేగింపు వర్ని మండల కేంద్రానికి చేరుకుంది. మండల కేంద్రంతో పాటు మల్లారం, డిపో తండా, సేవాలాల్ తండా, అంతాపూర్, పుట్టిగుట్ట గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించగా మహిళలు, పురుషులు, గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై స్వాగతం పలికారు. 11న జరిగే విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బద్యా నాయక్ కోరారు.

నగరంలో నేడు..

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని టౌన్–2 పరిధిలో సోమవారం విద్యుత్ మరమ్మతులు చేపట్టనున్నడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

డీ–2 సెక్షన్ పరిధిలోని ఖలీల్‌వాడీ, వీక్లీమార్కెట్, బొబ్బిలివీధి, కసాబ్‌గల్లీ, పూసలగల్లీ, రాజీవ్‌గాంధి ఆడిటోరియం, డీ–3 పరిధిలో ప్రభాస్‌టాకీస్, మహాలక్ష్మీలయం, అంబేద్కర్‌నగర్, సంజీవయ్యకాలనీలో, డీ–9 పరిధిలో సుభాష్‌నగర్, ఓల్డ్ ఎన్జీవోస్‌కాలనీ, పాముల బస్తీ, మీసేవా, డీ–5 సెక్షన్ పరిధిలో గూపన్‌పల్లి, గంగాస్థాన్‌ఫేస్–2,3, త్రిమూర్తి ప్రాంతాల్లో సోమవారం ఉదయం 7.30 గంటల నుంచి 9.30గంటల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

అధ్వానంగా పరిసరాలు



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండలోగల ఎస్సీ కాలనీ పరిసరాలు అధ్వానంగా మారాయి. రోడ్ల పక్కన చెత్తాచెదారం పేరుకుపోవడంతో కాలనీలో దుర్గంధం, అపరిశుభ్రత నెలకొంది. దీనివల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీపీ పాలకవర్గం స్పందించి చెత్తాచెదారాన్ని చెత్త ట్రాక్టర్లలో డంపింగ్‌యార్డుకు తరలించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: మనోహర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి

ఫోన్ నంబర్ : 9441834224

సైక్లింగ్‌తో ఆరోగ్య ప్రయోజనాలు





ఇందల్వాయిలో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది.. సిరికొండ మండల కేంద్రంలో..

ధర్పల్లి (ఇందల్వాయి): ప్రతిరోజు సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని మండల వైద్యాధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మహిళా ఆరోగ్య సిబ్బంది సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. ప్రతిరోజు సైకిల్ తొక్కడం ద్వారా శారీరక బరువు, రక్తపోటును నియంత్రించవచ్చని తెలిపారు. గుండె జబ్బుల ద్వారా సంభవించే మరణాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు అరుంధతి, భానుప్రియ తదితరులున్నారు.

సిరికొండలో..

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హెల్త్ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా వైద్య సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సమాఖ్య సభ్యులను శాలువాలతో సన్మానించారు. మెడికల్ ఆఫీసర్ అరవింద్, మాజీ ఎంపీపీ మంజుల, సఫియాబేగం, సూపర్‌వైజర్లు, ఏఎస్ఎంలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేయాలి



నిజామాబాద్ సిటీ: విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి సంఘ సభ్యులు కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు సత్యప్రకాష్‌చారి అన్నారు. నగరంలోని ఆర్యనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం భవనంలో ఆదివారం సంఘ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం మరింత అభివృద్ధి చెందాలన్నారు. ప్రతినెలా సంఘం సమావేశం నిర్వహించి, సంఘం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు సమావేశంలో చర్చించాలన్నారు. దీనికి జిల్లా సంఘం తోడ్పాటు అందిస్తుందన్నారు. నగర అధ్యక్షుడు సుధాకర్‌చారి, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణచారి, ఆర్యనగర్ సంఘ అధ్యక్షుడు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షుడు అంజయ్యచారి, కోశాధికారి నారాయణచారి, సంఘ సభ్యులు ఉన్నారు.

ఘనంగా హోలీ పండుగ



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో ఆదివారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, చిన్నారులు, యువకులు, ఒకరిపైఒకరు రంగులు చల్లుకొని ఆనందంగా గడిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,950	వెండి (కిలో)	68,400
22 క్యారెట్స్	52,493		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	20	క్యాప్సికం	20	40
బెండకాయ	50	70	గాజరుగడ్డ	20	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
బీర్నిసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	30	50
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– బలగం,1.30,7.30
సార్– 4.30,10.20
స్క్రీన్–2– గ్రంథాలయం–1.35
గ్యాంగ్‌లీడర్–4.30
వినరో భాగ్యము విష్ణుకథ–7.20
ఇన్ కార్(తెలుగు)–10.10
స్క్రీన్–3– ఆర్గానిక్ మామ –హైబ్రిడ్ అల్లుడు –,10.32,4.20,7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– వినరో భాగ్యము విష్ణుకథ–1.30
యాంటి–మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) – 7.20
బలగం–4.30 10.10
స్క్రీన్–2 – సార్–12.50,7.00
–ఆర్గానిక్ మామ –హైబ్రిడ్ అల్లుడు,3.50, 10.00
స్క్రీన్–3– గ్రంథాలయం–2.00
–ఇన్ కార్(తెలుగు)5.05
పఠాన్–హిందీ–7.15
వినరో భాగ్యము విష్ణు కథ– 10.30
స్క్రీన్–4– గ్యాంగ్‌లీడర్–11.50,6.20,9.40
సెల్ఫీ(హిందీ)–3.15

దేవి	సార్
నటరాజ్	ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	మిస్టర్ కింగ్స్
విజయ్	బలగం